


# కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)

Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 210 | శనివారం 02- ఆగష్టు 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695




## చర్చకు రండి..
### బీఆర్ఎస్ నేతలకు
### మంత్రి పొన్నం ప్రభాకర్ ఓపెన్ ఛాలెంజ్



**న్యూస్ డెస్క్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణలో ఇప్పుడు రేషన్ కార్డుల పండుగ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఉచిత బస్సులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని సంతోషం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ 3,500 ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొత్తగా 5500 రేషన్ కార్డులు ఇస్తున్నామని నొక్కిచెప్పారు.

## పనులు ఆలస్యం కావడం వల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం పెరిగిపోతుంది



**న్యూస్ డెస్క్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** దక్షిణ భారతదేశంలో ప్రభుత్వ రంగంలో అతిపెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రంగా నిలిచిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇన్‌ఛార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారం సందర్శించారు.




# గొర్రెల స్కాం ..
# ₹ 1,000 కోట్లు
### ఈడీ సంచలన ప్రకటన..

- గొర్రెల పథకం పేరుతో రూ.1000 కోట్లు మాయం
- తలసాని మాజీ OSD ఇంటిపై సోదాలు
- మృతుల పేర్లకు యూనిట్లు, నకిలీ వాహనాలు...
- లబ్ధిదారుల ఖాతాలకూ రావలసిన డబ్బులు మాయం: ప్రైవేట్ ఖాతాల్లోకి డైవర్ట్
- ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌కు కూడా నిధుల మళ్లింపు అనుమానాలు: ఈడీ

**న్యూస్ డెస్క్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణలో అమలైన "గొర్రెల పెంపకం అభివృద్ధి పథకం (SRDS)"లో భారీ అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో మనీ లాండరింగ్ నివారణ చట్టం (PMLA), 2002 కింద దర్యాప్తు చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) ఇటీవల హైదరాబాద్‌లోని ఎనిమిది ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. ఈ దర్యాప్తులో పలువురు ప్రభుత్వ అధికారులు, మధ్యవర్తులు, ప్రైవేటు వ్యక్తుల పాత్ర బయటపడింది. ఈడీ హైదరాబాద్ జోన్ కార్యాలయం జూలై 30న నిర్వహించిన సోదాల్లో ముఖ్యంగా మాజీ పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కి అప్పట్లో OSDగా ఉన్న జి.కళ్యాణ్ కుమార్ నివాసాన్ని సోదాలు చేశారు. అలాగే పథకంలో భాగంగా చెల్లింపులు పొందిన లబ్ధిదారులు, మధ్యవర్తుల ఇళ్లలోనూ తనిఖీలు నిర్వహించారు. ఈడీ తన దర్యాప్తును తెలంగాణ ACB నమోదు చేసిన రెండు FIRల ఆధారంగా ప్రారంభించింది. ఒక కేసులో మాజీ మంత్రికి చెందిన OSD పాత రికార్డులను లంచబద్ధంగా తీసుకెళ్లినట్లు ఆరోపణలు వచ్చాయి. మరో కేసులో ఓ గొర్రెల వ్యాపారి రూ. 2.1 కోట్ల చెల్లింపులు తమ ఖాతాకు రావాల్సి ఉన్నా, అవి ఇతర ఖాతాల్లోకి మళ్లించబడ్డాయని ఫిర్యాదు చేశారు.

## కేసీఆర్, కేటీఆర్ ఇద్దరికీ విలువలు లేవు..
### కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** కేసీఆర్ , కేటీఆర్ పై కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని అన్నారు. స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కానీ.. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే.. నవ్వొస్తుందని విమర్శించారు.

## బనకచర్ల విషయంలో బీఆర్ఎస్ తాకట్టు రాజకీయాలు
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**న్యూస్ డెస్క్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు.

# బనకచర్ల కట్టితే మేము అడ్డుకొని తీరుతాం

- కాళేశ్వరం అడ్డుకున్నది మీ నాన్నే
- తెలంగాణ హక్కుల కోసం సుప్రీం కోర్టుకు వెళ్తాం
- బనకచర్లపై కేంద్రం, రాష్ట్రం మౌనం విచారకరం
- ప్రాజెక్టులపై అవగాహన లేకుండా లోకేష్ మాట్లాడుతున్నారు
- తెలంగాణ నీళ్లు కాపాడుకుంటే ప్రాంతీయ విద్వేషాలా? - హరీష్ రావు



**న్యూస్ డెస్క్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హరీష్ రావు మాట్లాడుతూ.. "బనకచర్ల కట్టి తీరుతాం అని లోకేష్ మాట్లాడుతున్నారు.. కేంద్రం బలం, రేవంత్ రెడ్డి బలం చూసుకొని లోకేష్ మాట్లాడుతున్నారు.. లోకేష్ అలా మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదు.. సీఎం, మంత్రులు ఎవరూ కూడా ఖండించలేదు..ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం నోరు మూసుకొని ఉంది.. మేము కడితే ఎవరు ఆపుతారో చూస్తాం అని లోకేష్ అంటుంటే ..బనకచర్ల కట్టట్లేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. బనకచర్ల పై లోకేష్ బరి తెగింపు మాటలు మాట్లాడుతున్నారు.



## అధికారంలో ఉన్నోళ్లను దించడానికి కమ్యూనిస్టులు పనికొస్తరు

- గతంలో జర్నలిస్టులు అంటే గౌరవం ఉందేది
- తెలంగాణలో కాంగ్రెస్ విజయానికి కమ్యూనిస్టుల తోడు
- జర్నలిజం మారుతోంది... విశ్వసనీయత తగ్గుతోంది
- ఎర్రజెండా ఉన్నచోటే ప్రజలకు నమ్మకం
- ప్రభుత్వ పథకాలపై విశ్లేషణాత్మక కథనాలు రాయండి: జర్నలిస్టులకు సీఎం సూచన

2 పేజీ

## వాటికి మాత్రమే మేం వ్యతిరేకం..
### బీసీ రిజర్వేషన్లకు కాదు



**న్యూస్ డెస్క్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** బీసీ రిజర్వేషన్ల అంశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రిజర్వేషన్లు అమలుచేసే అధికారం రాష్ట్రానికి ఉందని అన్నారు.



## కాళేశ్వరం నివేదిక అధ్యాయానికి కమిటీ

**న్యూస్ డెస్క్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కాళేశ్వరం కమిషన్ నివేదికపై కమిటీ ఏర్పాటు చేసింది. ఇరిగేషన్ సెక్రటరీ, న్యాయశాఖ సెక్రటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేశారు. నివేదికను అధ్యయనం చేసి సారాంశాన్ని ఈనెల 4న కేబినెట్‌కు సమర్పించనున్నారు. కాగా, శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి కి కాళేశ్వరం కమిషన్ నివేదికను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. సంబంధిత నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు ఆయన అందజేశారు. శుక్రవారం ఆ నివేదిక సీఎంకు చేరింది.

## నిరాహార దీక్షకు అనుమతివ్వని పోలీసులు.. హైకోర్టుకు ఎమ్మెల్సీ కవిత?



**న్యూస్ డెస్క్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనలో భాగంగా 72 గంటల నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించిన విషయం తెలిసిందే. ఆమె దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో కవిత హైకోర్టును ఆశ్రయించనున్నట్లు సమాచారం. ప్రభుత్వం అడ్డుకున్నా.. ఎన్ని ఆటంకాలు సృష్టించినా 72 గంటల నిరాహార దీక్ష చేస్తానని కవిత స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదన్నారు.

## ఆర్టిఐ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది
- ప్రజా సమాచార అధికారి ఆర్టిఐపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

3 పేజీ



# బనకచర్ల విషయంలో బీఆర్ఎస్ తాకట్టు రాజకీయాలు - టీపీసీసీ చీఫ్

బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్. శుక్రవారం వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాదయాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటి వరకు గత బీఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అప్పటి ఆంధ్రా పాలకులకు కేసీఆర్, హరీష్‌రావు తలొగ్గి కాంప్రమైజ్ అయ్యారని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్. బనకచర్ల ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మహేష్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుకట్ట వేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు బయటకు వస్తాయని పసిగట్టి తమ ప్రభుత్వంపై ముందే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది... దాన్ని సరిదిద్దే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# కేసీఆర్, కేటీఆర్ ఇద్దరికీ విలువలు లేవు.. కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** కేసీఆర్ , కేటీఆర్ పై కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని అన్నారు. స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కానీ.. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే.. నవ్వొస్తుందని విమర్శించారు. ఫిరాయింపులు మొదలు పెట్టిందే బీఆర్ఎస్ అని గుర్తుచేశారు. ఈ అంశంపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌లో ఎవరికీ లేదని అన్నారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరికీ విలువలు లేవని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో వ్యవస్థలను విధ్వంసం చేశారని అన్నారు. కాగా, పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. అనర్హత పిటిషన్లపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంట్‌లో చేసిన ప్రసంగాలను కూడా పరిశీలించామని సీజేఐ తెలిపారు.

# రేవంత్ పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉంది



**న్యూస్ డెస్క్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అన్న నిజం ఫార్మా సిటీ భూముల వ్యవహారంతో మరోసారి తెలిసిందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అధికారంలోకి వస్తే ఫార్మా సిటీని రద్దుచేసి భూములను తిరిగి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇతర అవసరాలకు వాటిని మళ్లించడం అత్యంత నీచమైన చర్య అని మండిపడ్డారు. అధికారం ఉందన్న అహంకారంతో ప్రజల అనుమతి లేకుండా భూముల సర్వే జరపాలనుకోవడం ఫాసిస్టు చర్య అన్నారు. మా భూములు మాగ్గావాలె అని మర్లవడ్డ రైతులపై అక్రమ కేసులు పెడుతున్న రేవంత్ రాక్షసత్వాన్ని అడ్డుకుంటామన్నారు.


ఫార్మా రైతులను నిలువునా ముంచి అనుముల అన్నదమ్ముల కోసమే ఫ్యూచర్ సిటీని రేవంత్ రెడ్డి నిర్మిస్తున్నాడని కేటీఆర్ విమర్శించారు. అడుగడుగునా అన్నదాతలు మర్లవడుతున్నా, ఏకంగా ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడిస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి రావడం లేదన్నారు. చట్టప్రకారం భూములను తిరిగి పొందే హక్కు ఉన్న రైతులతో ప్రభుత్వం ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నించారు. ఓవైపు ఫార్మా సిటీ రద్దు చేస్తున్నట్టు ప్రకటించి, మరోవైపు కొనసాగిస్తామని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన రేవంత్ ప్రభుత్వం, అటు ప్రజలను, ఇటు న్యాయస్థానాలను మోసం చేసిందన్నారు. ఫార్మా సిటీ రద్దైతే తమ భూములు తిరిగి వస్తాయని ఆశపడ్డ రైతుల నోట్లో మట్టికొడుతున్న రేవంత్ రెడ్డికి కర్రుగాల్చి వాతపెట్టేందుకు అన్నదాతలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ హెచ్చరించారు.

లగచర్ల గిరిజన రైతుల భూములు, కంచె గచ్చిబౌలి అటవీ భూములు, అనుముల బ్రదర్స్ కోసం ఇప్పుడు ఫార్మాసిటీ అన్నదాతల భూములను చెరబట్టే పన్నాగాల దాకా.. రేవంత్ పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉందన్నారు కేటీఆర్.

అబద్ధపు హామీలి ఇవ్వడం, యథేచ్ఛగా చట్టాలను ఉల్లంఘించడం, ప్రశ్నించిన వారిని వేధించడం, సిగ్గులేకుండా భూ కబ్జాలు చేయడమే మూల స్తంభాలుగా రేవంత్ ప్రభుత్వ పాలన నడుస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. అంతరించి పోయాయని అనుకున్న రాబందులు కాంగ్రెస్ నేతల రూపంలో తెలంగాణ ప్రజలను పీక్కుతింటున్నాయని కేటీఆర్ నిప్పులు చెరిగారు.దోస్తులకు దోచిపెట్టేందుకు చీకటి ఒప్పందాలతో తెరపైకి తెచ్చిన ఫ్యూచర్ సిటీకి అక్రమంగా భూములు కేటాయిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. భూములు తిరిగి ఇచ్చేవరకు రైతుల పక్షాన బీఆర్ఎస్ ఉద్యమిస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# కాళేశ్వరం నివేదిక అధ్యాయానికి కమిటీ

**న్యూస్ డెస్క్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.



కాళేశ్వరం కమిషన్ నివేదికపై కమిటీ ఏర్పాటు చేసింది. ఇరిగేషన్ సెక్రటరీ, న్యాయశాఖ సెక్రటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేశారు. నివేదికను అధ్యయనం చేసి సారాంశాన్ని ఈనెల 4న కేబినెట్‌కు సమర్పించనున్నారు. కాగా, శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి కి కాళేశ్వరం కమిషన్ నివేదికను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. సంబంధిత నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు ఆయన అందజేశారు. శుక్రవారం ఆ నివేదిక సీఎంకు చేరింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు భేటీ అయ్యారు.

# పనులు ఆలస్యం కావడం వల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం పెరిగిపోతుంది

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ, ప్రస్తుతం ఈ ప్లాంట్‌లో రెండు యూనిట్ల ద్వారా 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. మిగిలిన మూడు యూనిట్ల పనులు డిసెంబర్ నాటికి పూర్తవుతాయని, రిపబ్లిక్ డే నాటికి అవి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రాబోతున్నాయని తెలిపారు.

గత ప్రభుత్వ పాలనపై విమర్శలు చేస్తూ, రెండు సంవత్సరాల పాటు ఈ ప్రాజెక్టును గాలికి వదిలేశారని ఆరోపించారు. పర్యావరణ అనుమతులు, సమస్యల పరిష్కారంలో కూడా అప్పటి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు. పనులు ఆలస్యం కావడంతో ప్రభుత్వం ఆర్థికంగా భారితనాన్ని మోస్తుందని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుత ప్రజా ప్రభుత్వం చొరవ తీసుకున్నందువల్లే రెండు యూనిట్లు పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించగలిగామని చెప్పారు. మిగిలిన యూనిట్లను కూడా తక్షణమే పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

ప్లాంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు, వారి పిల్లలకు విద్యా, వైద్య సేవలు అందిస్తామని భట్టి హామీ ఇచ్చారు. అంతేకాక, ప్లాంట్ కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులకు కూడా అత్యుత్తమ విద్యా, వైద్య సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో భూ నిర్వాసితులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, వారికి న్యాయమైన పరిహారం ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పుడు ఆ బాధితులందరికీ న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# అధికారంలో ఉన్నోళ్లను దించడానికి కమ్యూనిస్టులు పనికొస్తరు : సీఎం రేవంత్ రెడ్డి

**న్యూస్ డెస్క్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో కమ్యూనిస్టుల పాత్ర ఉందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. నవతెలంగాణ 10 వార్షికోత్సవ సభలో మాట్లాడిన రేవంత్.. తనకు కమ్యూనిస్టులంటే అపారమైన గౌరవం ఉందన్నారు. 2004లోనూ కాంగ్రెస్ గెలుపులో కమ్యూనిస్టుల పోరాటం ఉందని చెప్పారు.

ప్రజా ఉద్యమంలో ఎర్ర జెండా ఉన్నప్పుడే ప్రజలకు నమ్మకం ఉంటుందన్నారు సీఎం రేవంత్. అధికారంలో ఉన్నోళ్లను దింపడానికి కమ్యునిస్టులు ఉపయోగపడతారని చెప్పారు. పాలకుల తప్పులను ప్రశ్నించడానికి కమ్యునిస్టులు ముందుంటారని అన్నారు రేవంత్.

గతంలో జర్నలిస్టులు అంటే గౌరవం ఉండేదన్నారు రేవంత్. జర్నలిస్టులు చాలా మంది ప్రజల కోసం పనిచేశారని చెప్పారు. కానీ ప్రస్తుత సమాజంలో జర్నలిజం తీరు మారుతోందన్నారు. రాజకీయ నేతల విశ్వసనీయత దెబ్బతిన్నట్టే..జర్నలిస్టుల విశ్వసనీయత తగ్గుతోందన్నారు. సోషల్ మీడియాలో విపరీత దోరణలు పెరుగుతున్నాయన్న రేవంత్... చాలా అంశాలపై మాట్లాడాలంటే ముందు జర్నలిస్టులతో చర్చించే వాళ్లమని చెప్పారు. విద్యుత్ అంశాలపై సీనియర్ జర్నలిస్టులతో మాట్లాడి నోట్ చేసుకునేదన్నారు.ప్రభుత్వ పథకాల తప్పిదాలను విశ్లేషించి రాయాలని సూచించారు రేవంత్. పాలనలో పట్టుకోసం విశ్లేషణాత్మక కథనాలను చదవాలన్నారు. అబద్ధపు పునాదులపై రాజకీయం నిర్మించుకుంటే అది త్వరలోనే కూలుతుందన్నారు సీఎం రేవంత్.

# బనకచర్ల కట్టితే మేము అడ్డుకొని తీరుతాం


**న్యూస్ డెస్క్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హరీష్ రావు మాట్లాడుతూ.. "బనకచర్ల కట్టి తీరుతాం అని లోకేష్ మాట్లాడుతున్నారు.. కేంద్రం బలం, రేవంత్ రెడ్డి బలం చూసుకొని లోకేష్ మాట్లాడుతున్నారు.. లోకేష్ అలా మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదు.. సీఎం, మంత్రులు ఎవరూ కూడా ఖండించలేదు..ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం నోరు మూసుకొని ఉంది.. మేము కడితే ఎవరు ఆపుతారో చూస్తాం అని లోకేష్ అంటుంటే ..బనకచర్ల కట్టట్లేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. బనకచర్ల పై లోకేష్ బరి తెగింపు మాటలు మాట్లాడుతున్నారు. సాగునీటి ప్రాజెక్టుల పై లోకేష్ అవగాహన లేకుండా మాట్లాడు తున్నారు.అధికారం, కేంద్రం, రేవంత్ రెడ్డి మా చేతుల్లో ఉన్నారు కదా అని లోకేష్ ఏది పడితే అది మాట్లాడు తున్నారు.. మీరు చెప్పేది నిజం అయితే.. కేంద్రం ఎందుకు మీ డిపిఆర్ ను తిరస్కరించారు.. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతులు లేవు అని లోకేష్ అంటున్నారు.. అన్ని అనుమతులు కాళేశ్వరం ప్రాజెక్టు కు ఉన్నాయి.. కాళేశ్వరం ప్రాజెక్టు ను టీడీపీ అడ్డుకోలేదు అని లోకేశ్ అంటున్నాడు.. లోకేష్ మీకు తెలియకుంటే మీ నాన్న ను అడగండి.. కాళేశ్వరం ను అడ్డుకున్నరా లేదా తెలుసుకోండి.. కాళేశ్వరం అడ్డుకోవడానికి మీ నాన్న కేంద్రానికి ఏడు ఉత్తరాలు రాశారు. కృష్ణా నీళ్లను తరలించి నట్టుగా గోదావరి నీళ్లను తరలించుకు పోవాలని చూస్తున్నారు.. బనకచర్ల ప్రాజెక్టు ఎలా అడ్డుకోవాలో మాకు తెలుసు.. మా హక్కులకోసం మేము మాట్లాడుతున్నాం.. మాకు హక్కులకు ఇబ్బంది కలగకుండా చేసుకుంటే మేము మాట్లాడము.. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నాం అని మాట్లాడుతున్నారు.. తెలంగాణ ప్రజలకు కడుపు లేదా.. మా నీళ్లు మాకు రావొద్దా.. బతుకు దెరువు కోసం అడిగితే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడమా.. బాబ్లీ గురించి కొట్లాడిన మీ నాన్న కూడా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి నట్టేనా.. అవసరం అయితే బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టు కు వెళుతుంది.. బనకచర్ల ప్రాజెక్టు ఆపే వరకు పోరాడతాము.. మీరు కట్టి తీరుతాం అంటే మేము అడ్డుకొని తీరుతాం.. తెలంగాణ ను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కోట్లాడి బనకచర్ల ఆపుతామని" హరీష్ రావు స్పష్టం చేశారు.

# నిరాహార దీక్షకు అనుమతివ్వని పోలీసులు..

## హైకోర్టుకు ఎమ్మెల్సీ కవిత?

**న్యూస్ డెస్క్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనలో భాగంగా 72 గంటల నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించిన విషయం తెలిసిందే. ఆమె దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో కవిత హైకోర్టును ఆశ్రయించనున్నట్లు సమాచారం. ప్రభుత్వం అడ్డుకున్నా.. ఎన్ని ఆటంకాలు సృష్టించినా 72 గంటల నిరాహార దీక్ష చేస్తానని కవిత స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదన్నారు.

# ఎలాంటి తప్పు చేయలేదు.. త్వరలో అన్ని విషయాలు చెబుతా: డాక్టర్ నమ్రత



**న్యూస్ డెస్క్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రతను పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. అంతకు ముందు ఆమెకు గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం నార్త్‌జోన్ డీసీపీ కార్యాలయానికి తరలించారు. గోపాలపురం పోలీసులు ఆమెను ప్రశ్నించనున్నారు. కోర్టు ఆమెకు 5 రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతించిన విషయం తెలిసిందే. గాంధీ ఆసుపత్రి వద్ద నమ్రత మాట్లాడుతూ.. తాను ఎలాంటి తప్పు చేయలేదన్నారు. ఆర్మీ వ్యక్తి తనపై తప్పుడు ఆరోపణలు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. త్వరలోనే అన్ని విషయాలు వెల్లడిస్తాననిచెప్పారు. సృష్టి సరోగసి అక్రమాల కేసులో నమ్రత ఏ1గా ఉన్నారు. సరోగసి పేరుతో ఆమె పలువురు దంపతులను మోసం చేసి డబ్బులు దండుకున్నారు. ఏజెంట్ల సాయంతో అస్సాంకు చెందిన మహిళల నుంచి పిల్లలను కొనుగోలు చేసి తీసుకొచ్చి దంపతులకు వారి బిడ్డగా అప్పగించారు. మరోవైపు నిబంధనలకు విరుద్ధంగా వీర్యం, అండాలు సేకరించి ఇతర రాష్ట్రాల్లో విక్రయించారు

# చర్చకు రండి.. - బీఆర్ఎస్ నేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఓపెన్ ఛాలెంజ్



**న్యూస్ డెస్క్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణలో ఇప్పుడు రేషన్ కార్డుల పండుగ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఉచిత బస్సులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని సంతోషం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ 3,500 ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొత్తగా 5500 రేషన్ కార్డులు ఇస్తున్నామని నొక్కిచెప్పారు. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు మంత్రి పొన్నం ప్రభాకర్. రేషన్ కార్డుల్లో అర్హులు ఉంటే లబ్ధిదారులందరికీ అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. రేషన్ కార్డుల్లో 2,30,000 మంది నూతన పేర్లు చేర్చామని చెప్పుకొచ్చారు. రేషన్ కార్డులు రాని పేదలు దరఖాస్తు చేసుకుంటే పార్టీలకు అతీతంగా అందజేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రోడ్లు, విద్యుత్, ఇతర సమస్యలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. 56941 రేషన్ కార్డులు ఉంటే 2లక్షల మందికి సన్నబియ్యం అందజేస్తున్నామని ప్రకటించారు. అభివృద్ధి పనుల్లో తమ ప్రభుత్వం రాజకీయం చేయదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రేషన్ కార్డుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన, కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, దేదీప్య, రాజ్‌కుమార్ పటేల్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 11 ఏళ్ల తర్వాత తొలిసారిగా ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను అందజేసిందని ప్రకటించారు గత కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించలేదని.. తమ ప్రభుత్వంలో రేషన్ కార్డుల కోసం ప్రజల ఎదురుచూపులకు తెరపడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సభలో వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృతంలోని తెలంగాణ ప్రభుత్వం సుమారు 6 లక్షల పై చిలుకు కార్డులను అందజేశామని తెలిపారు. దేదీప్య మాట్లాడుతుండగా మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డు తగిలారు. అప్పుడు మీ ప్రభుత్వం చేసిన ప్రతి విషయం ప్రజలు గమనించారని అన్నారు. అనంతరం దేదీప్య మాట్లాడిన తర్వాత ఆక్వా చైర్మన్ రాఘవరెడ్డి గత కేసీఆర్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఆ సమయంలో దేదీప్య మాట్లాడేందుకు ప్రయత్నించగా చాల్లే అమ్మ కూర్చో అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. పేదలకు నిజమైన సేవ చేసే పార్టీ కాంగ్రెస్ అని ఉద్ఘాటించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో భారీ సంఖ్యలో రేషన్ కార్డులను తమ ప్రభుత్వం అందజేస్తోందని ఆక్వా చైర్మన్ రాఘవరెడ్డి పేర్కొన్నారు.

# గొర్రెల స్కాం .. వెయ్యికోట్లు ఈడీ సంచలన ప్రకటన..

కాగా, 2021 మార్చిలో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన CAG ఆడిట్ నివేదికలోనూ గొర్రెల పంపిణీ పథకంలో అనేక అక్రమాలు వెలుగుచూశాయి. అందులో భాగంగా మృతుల పేర్లకు యూనిట్లు



కేటాయించడం, నకిలీ ట్రాన్స్‌పోర్ట్ వాహనాల వివరాలు చూపించడం, వాస్తవ లబ్ధిదారులకు కాకుండా ఇతరుల ఖాతాల్లోకి నిధుల మళ్లింపులు ఉన్నాయని వెల్లడైంది. ఈ నివేదిక కేవలం 7 జిల్లాలకు పరిమితమవగా, అందులోనే రూ.253.93 కోట్ల నష్టం జరిగినట్లు తేలింది. ఈ లెక్కను 33 జిల్లాలకు విస్తరించి చూస్తే, మొత్తం నష్టం రూ.1000 కోట్లను దాటి ఉండే అవకాశముందని ఈడీ అంచనా వేసింది. ఈడీ సోదాల్లో తేలిన మరిన్ని కీలక అంశాలు ఏమిటంటే, ప్రభుత్వ నిధులు నకిలీ వ్యక్తులు/సంస్థల ఖాతాల్లోకి మళ్లించబడ్డాయి. వాస్తవంగా గొర్రెల కొనుగోలు లేదా అమ్మకం జరగకపోయినా, నకిలీ వౌచర్లు చూపిస్తూ పాత యూనిట్లను తిరిగి ఉపయోగించి నిధులను దుర్వినియోగం చేసినట్టు గుర్తించారు. ఇక సోదాల్లో స్వాధీనం చేసుకున్న 200కు పైగా పాస్‌బుక్కు, ఖాళీ చెక్కు పుస్తకాలు, బ్యాంక్ వివరాలు, 31 మొబైల్ ఫోన్లు, 20 సిమ్ కార్డులు అక్రమ కార్యకలాపాల్లో ఉపయోగించబడినట్లు అనుమానిస్తున్నారు. ఈ అకౌంట్లలో కొన్నింటిని ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ లోనూ వాడినట్లు ఈడీ గుర్తించింది. ఈడీ అధికారులు పేర్కొన్న ప్రకారం, "గొర్రెల పంపిణీ పథకంలో లబ్ధిదారులకు వెళ్లాల్సిన నిధులు కొందరు ప్రైవేటు వ్యక్తులు తమ ఖాతాల్లోకి మళ్లించుకున్నారు. పథకం అమలులో ఉన్న అధికారులు, మధ్యవర్తులు, నకిలీ కంపెనీల పాత్ర ఉందని స్పష్టమవుతోంది. మొత్తం అక్రమ లావాదేవీల విలువ రూ.1000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా." ప్రస్తుతం ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. మరోవైపు, రాజకీయంగా ఈ అంశం రాష్ట్రంలో సంచలనం రేపే అవకాశం ఉంది. మరిన్ని ఆధారాలు వెలుగులోకి వస్తే, పలువురు కీలక నేతలు కూడా ఈ కేసులో నిందితులుగా నిలవవచ్చని భావిస్తున్నారు.

# వాటికి మాత్రమే మేం వ్యతిరేకం.. బీసీ రిజర్వేషన్లకు కాదు

**న్యూస్ డెస్క్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** బీసీ రిజర్వేషన్ల అంశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రిజర్వేషన్లు అమలుచేసే అధికారం రాష్ట్రానికి ఉందని అన్నారు. కాంగ్రెస్‌కు చేతకాక కేంద్రంపై నెడుతున్నారని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం కాదని చెప్పారు. మతపరమైన రిజర్వేషన్లకు మాత్రమే వ్యతిరేకమని అన్నారు. దీనిపై పదే పదే కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ శనివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఆర్.కృష్ణయ్య ప్రకటించారు.



# పాలేరు అంటేనే కాంగ్రెస్

## తుంబూరు దయాకర్ రెడ్డి

**వివిధ పార్టీల నుంచి గొల్లగూడెం కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు**



**ఏదులాపురం, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** పాలేరు అంటేనే కాంగ్రెస్. ఈ నేల ఎప్పటినుంచో ప్రజాస్వామ్య పక్షాన నిలిచింది. ప్రజల గుండెల్లో ఎప్పటికీ కాంగ్రెస్‌కే స్థానం ఉంటుంది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు గొల్లగూడెం ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్, టీడీపీ, సీపీఎం పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దాదాపు 50 కుటుంబాలు ఈ చేరికలో భాగమయ్యాయి. కొత్తగా వచ్చిన వారికి కండువా కప్పి దయాకర్ రెడ్డి ఆహ్వానం పలికారు. "కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలే ఈ చేరికలకు ప్రేరణ" అని ఆయన పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో తిప్పట్ల శ్రీను, సారిక నాగరాజు, తాళ్ళ భద్రం, బట్టు సత్యనారాయణ, బొడ్డు సైదులు, నర్రా సతీష్, మోదల కోటయ్య, నర్రా వేణు, చీర్లా నాగరాజు, ఏనుగు చెమ్మా రెడ్డి, తలసాని గణేష్, బండపల్లి గవాస్కర్, షేక్ గౌస్ తదితరులు ఉన్నారు. ఈ చేరికలు కాంగ్రెస్ పార్టీ 19వ వార్డు అధ్యక్షుడు మలాది మల్లయ్య, కార్యదర్శి సత్తి యాకయ్య, నాయకులు కుర్రి హస్సేన్, గంగుల గోపి, పల్లెబోయిన వీరబాబు, బోయిన నాగరాజు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, అజ్మీర అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై కొత్తగా వచ్చిన వారిని స్వాగతించారు.

# ఉద్యోగులకు సత్కారం



**ఖమ్మం టౌన్, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** జిల్లా విద్యాశాఖధికారి కార్యాలయం ఖమ్మంలో పదవి విరమణ పొందిన ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి యస్. సత్య నారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి యం. వెంకటేశ్వర చారీ లను సభ అధ్యక్షులు యం. దేవేందర్ కుమార్ నిర్వాహకులు జిలాని మరియు కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులు చావా శ్రీనివాస రావు. యస్ శ్రీధర్ బాబు, లక్ష్మి ప్రసాద్, రాజశేఖర్ భాను ప్రకాష్, శ్రీనివాస్, కిషోర్ , పాపారావు, మరియు సిబ్బంది కె. శ్రీనివాస్, పూర్ణ ప్రసాద్, స్వర్ణలత, శేషు కుమారి, యూసఫ్ పాషా,నాగేశ్వర రావు, శ్రీదేవి, జరీనా,అనిత, మాణిక్యం, యాకుబ్ పాషా, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డకు క్వింటా బియ్యం అందజేత

## కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బాధవత్ పవన్ కళ్యాణ్ నాయక్

**కేసముద్రం, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండ (ఎస్టి కాలనీ)కి చెందిన గుగులోత్ బిచ్చ నాయక్-బద్రి దంపతుల రెండవ కుమార్తైన గుగులోత్ స్వప్న వివాహం వరుడు బానోత్ నరేష్ తో వివాహం జరిగింది. 10 సంవత్సరాల కిందట తల్లిని కోల్పోయిన స్వప్న తన తండ్రి గుగులోత్ బిచ్చ నాయక్ రోజువారి కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. ఆరు సంవత్సరాల కిందట పెద్ద కూతురు గుగులోత్ సంగీత కు వివాహం జరిపించాడు. తల్లి లేని పేదింటి ఆడబిడ్డ వివాహానికి తోచిన సహాయాన్ని అందించాలని కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బాధవత్ పవన్ కళ్యాణ్ నాయక్ నీ కోరగా క్వింటా బియ్యాన్ని అందజేశారు.



# మక్బుల్, వనం కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ



**ఖమ్మం బ్యూరో, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ బీఆర్ఎస్ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బుల్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందిన విషయం విధితమే కాగా ఖమ్మం కార్పొరేషన్‌లోని ముస్తఫా నగర్ నందు వారి నివాసానికి బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం నాడు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నామ వెంట బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఇలియాజ్, కార్యదర్శి సలీం, శేషు, కరిముల్లా, జమల్, లాలా, జబ్బర్, రియాకత్ అలీ, ఇస్మాయిల్, నెమలి కిషోర్ ఉన్నారు.



అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు , మన తెలంగాణ దినపత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్ వనం వెంకటేశ్వర్లు గారి మాతృమూర్తి వనం లక్ష్మమ్మ ఇటీవల మృతిచెందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఖమ్మం నగరంలోని బస్ డిపో రోడ్డులో ఉన్న వనం వెంకటేశ్వర్లు నివాసానికి నామ నాగేశ్వరరావు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా లక్ష్మమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం వనం కుటుంబ సభ్యులతో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెంకట్రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, మురారి, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు, జిల్లా ఉపాధ్యక్షులు మోహినుద్దీన్, జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణ, నగర అధ్యక్షులు శ్రీనివాస్, కోశాధికారి వేణు, ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు కనకం సైదులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పురుషోత్తం, కోశాధికారి కళ్యాణ్, ఎలక్ట్రానిక్ మీడియా మహేందర్, ప్రింట్ మీడియా మేడి రమేష్, నాగేశ్వరరావు, పయనీర్ ఎలక్ట్రానిక్ బుర్రి శ్రీనివాస్, ఫోటోగ్రాఫర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణప్రసాద్, షారుక్, కంచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం

**ఖమ్మం బ్యూరో, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం నాడు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల వివాహం జరిగిన పలువురు కొత్త దంపతుల ఇళ్లకు వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలియజేసి వారిని ఆశీర్వదించారు. జహీర్ పురా ప్రాంతానికి చెందిన బాలకృష్ణ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి శ్రీనివాసరావు కుమారుడు అజయ్ వివాహం భవానితో ఇటీవల జరగగా వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకుడు బాతురాజు కనకయ్య సోదరుడు, ఖమ్మం గాంధీనగర్‌కు చెందిన చంద్రయ్య కుమారుడు శ్యామ్ వివాహం అమనితో జరగగా వారి నివాసానికి వెళ్లి నూతన జంటను ఆశీర్వదించారు.





**మంకెన రమేష్‌కు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు**

ఖమ్మం కార్పొరేషన్‌లోని బైపాస్ రోడ్డున గల భరత్ హెూమ్స్ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ నెం 301లో గృహ ప్రవేశం నిర్వహించిన మంకెన రమేష్ గృహాన్ని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గారు సందర్శించారు. ఈ సందర్భంగా రమేష్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలుపుతూ, గృహ ప్రవేశం సందర్భంగా సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో డివిజన్ నాయకులు రవి నాయక్, తోట వీరభద్రం, తొట్టె వెంకన్న, గజ్జెల వెంకన్న కుటుంబ సభ్యులు గంధం కోటేశ్వరరావు,వేముల క్రిష్ణ, బసవయ్య, వెంకటేశ్వర్లు, లోకేష్, ఉపేంద్ర భవాని ప్రసాద్ లతో పాటు బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, తన్నీరు రవి, వాకాదని కోటేశ్వరరావు, బిఆర్ఎస్ యువత రేగళ్ల కృష్ణప్రసాద్, షారుక్, కంచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది**

**ప్రజా సమాచార అధికారి ఆర్టిఐపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి**



**ఖమ్మం బ్యూరో, 01 ఆగష్టు (కెరటం న్యూస్):** జిల్లాలో ఆర్టిఐ చట్టాన్ని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సమాచార హక్కు చట్టం కమీషనర్ లు పీ.వీ. శ్రీనివాసరావు, భూపాల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు సమాచార హక్కు చట్టం కమీషనర్ లు ఖమ్మం జిల్లాలో పర్యటించి పెండింగ్ ఆర్టిఐ దరఖాస్తులపై సమీక్షించి, చట్టంపై అవగాహన కల్పించారని కలెక్టర్ తెలిపారు. ఆర్టిఐచట్టంపై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని ఆర్టిఐ కమీషన్ లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు, బాధ్యతలు చట్ట పరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. ఆర్టిఐ కమీషనర్లు అందించిన సూచనలు, సలహాలను ఖమ్మం జిల్లాలోని ప్రజా సమాచార అధికారులు తూచా తప్పకుండా పాటించాలని, చిన్న చిన్న కారణాల వల్ల సమాచారం ఇవ్వని కేసులను త్వరగా డిస్పోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయడం ద్వారా పాలనలో పారదర్శకత ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు పైగా ఆర్టిఐ కమీషన్ లేని కారణంగా 15 వేలకు పైగా కేసులు పెండింగ్ పడ్డాయని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఆర్టిఐ కమీషన్ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తే అనవసరపు అనుమానాలకు తావు ఉంటుందని అన్నారు. ఆర్టిఐ దరఖాస్తులను సకాలంలో డిస్పోజ్ చేయడం ద్వారా ప్రజలలో ఉన్న అనుమానాలు తీరి పోతాయని అన్నారు. ప్రపంచంలో భారత దేశం సమాచార హక్కు చట్టం అమలులో 8వ స్థానంలో ఉందని అన్నారు. మన దగ్గర ఉన్న సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని అన్నారు. మన అధికారులు అనవసరంగా భయాందోళనలకు గురై సమాచారాన్ని దాచి పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానానికి చేరుకోవాలని మన దేశంలో తెలంగాణ రాష్ట్రం ప్రధమంగా సమాచార హక్కు చట్టం అమలు చేసే దిశగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



సమాచార హక్కు చట్టం కమీషనర్ భూపాల్ మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం ప్రజల్లోకి తీసుకుని వెళ్ళెందుకు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పని చేయాలని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం అడిగే హక్కు కల్పించిన వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. ప్రతి ప్రజా సమాచార అధికారి ఆర్.టి.ఐ. చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 2005లో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం మన దేశంలో తీసుకొని వచ్చిందని అన్నారు. ప్రజా సమాచార అధికారి తప్పుడు సమాచారం అందించినా, ఆలస్యం చేసినా ఆర్టిఐ చట్టం ప్రకారం ఆర్టిఐ కమీషన్ వారిపై చర్యలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆర్టిఐ చట్టం నిబంధనలు తెలుసుకొని ప్రతి అధికారి పాటించాలని అన్నారు. అనంతరం ప్రజా సమాచార అధికారులకు ఆర్టిఐ చట్టం అమలులో ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసారు. అనంతరం ఆర్టిఐ కమిషనర్లు వివిధ శాఖలలో ఉన్న పెండింగ్ కేసులపై శాఖ అధికారుల నుండి అప్పీలను స్వీకరించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విరాట్ కోహ్లీ బాత్రూమ్‌లో ఏడ్చాడు.. ఆసక్తికర విషయం చెప్పిన చహల్!



స్పోర్ట్స్ న్యూస్,01 ఆగస్టు (కెరటం న్యూస్): టీం ఇండియా లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ షాకింగ్ విషయం బయటపెట్టాడు. యుజ్వేంద్ర చాహల్ ప్రకారం, తాను ఒకసారి భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ బాత్రూంలో ఏడుస్తున్నట్లు చూశానని చెప్పుకొచ్చాడు. 2019 ప్రపంచ కప్ సెమీఫైనల్‌లో న్యూజిలాండ్ చేతిలో మాంచెస్టర్‌లో ఓడిపోయిన తర్వాత విరాట్ కోహ్లీ, దాదాపు ప్రతి ఇతర భారతీయ ఆటగాడు బాత్రూంలో ఏడుస్తున్నట్లు తాను చూశానని యుజ్వేంద్ర చాహల్ వెల్లడించాడు. 2019 ప్రపంచ కప్ సెమీఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఇది భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని ఆడిన చివరి అంతర్జాతీయ మ్యాచ్ అని కూడా నిరూపితమైంది.

'విరాట్ కోహ్లీ బాత్రూంలో ఏడుస్తుండటం నేను చూశాను'..

ఈ విషయాన్ని యుజ్వేంద్ర చాహల్ ఒక పాడ్‌కాస్ట్‌లో వెల్లడించారు. 2019 ప్రపంచ కప్ సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో యుజ్వేంద్ర చాహల్ కూడా భారత ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉన్నాడు. ఈ సందర్భంగా యుజ్వేంద్ర చాహల్ మాట్లాడుతూ, '2019 ప్రపంచ కప్‌లో, నేను అతను (విరాట్ కోహ్లీ) బాత్రూంలో ఏడుస్తున్నట్లు చూశాను. తరువాత నేను చివరి బ్యాట్స్‌మన్‌ని, నేను అతనిని దాటుతున్నప్పుడు, అతని కళ్ళలో నీళ్ళు వచ్చాయి. 2019లో, బాత్రూంలో అందరూ ఏడుస్తున్నట్లు నేను చూశాను' అంటూ చెప్పుకొచ్చాడు.

రోహిత్, విరాట్ కెప్టెన్సీ మధ్య తేడా..

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కెప్టెన్సీ మధ్య వ్యత్యాసాన్ని యుజ్వేంద్ర చాహల్ కూడా చెప్పాడు. యుజ్వేంద్ర చాహల్ మాట్లాడుతూ, 'మైదానంలో రోహిత్ భయ్యా ప్రవర్తన నాకు చాలా ఇష్టం. అతను చాలా మంచి కెప్టెన్. విరాట్ భయ్యాతో, అతను ప్రతిరోజూ అదే శక్తితో బరిలోకి వస్తాడు. అది ఎల్లప్పుడూ పెరుగుతుంది, ఎప్పటికీ తగ్గదు' అంటూ తెలిపాడు.

దానికి చింతిస్తున్నాను..

2019 ప్రపంచ కప్ గురించి మరింత మాట్లాడుతూ, యుజ్వేంద్ర చాహల్ మాట్లాడుతూ, 'ఇది మహి భాయ్ చివరి మ్యాచ్. ఈ మ్యాచ్‌లో నేను ఇంకా బాగా రాణించగలిగాను. నాకు ఇప్పటికీ బాధగా ఉంది. నేను నన్ను నేను కొంచెం ఎక్కువగా ప్రేరేపించుకోగలిగాను, కొంచెం బాగా బౌలింగ్ చేసి 10-15 పరుగులు తక్కువ ఇచ్చాను. కానీ కొన్నిసార్లు అలా జరగదు. ఆలోచించడానికి సమయం దొరకదు. నేను ప్రశాంతంగా ఉంటే, నేను ఇంకా బాగా చేయగలిగానని నాకు అనిపించింది. నేను నా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చాను, కానీ అది సెమీ-ఫైనల్, ఒక బిగ్ మ్యాచ్, 10-15% అదనంగా ఇవ్వాల్సి ఉంటుంది' అని తెలిపాడు.

# 13 ఏళ్ల తరువాత ఇండియన్ టీంకి స్వదేశీ కోచ్



స్పోర్ట్స్ న్యూస్,01 ఆగస్టు (కెరటం న్యూస్): భారత పురుషుల జాతీయ ఫుట్‌బాల్ జట్టు ప్రధాన కోచ్‌గా ఖలీద్ జమీల్ నియమితులయ్యారు. 13 సంవత్సరాల తరువాత కోచ్ స్థానం భారతీయుడికి లభించింది. ఈయన 2017లో ఐజ్వాల్ ఫుట్‌బాల్ క్లబ్‌ను చారిత్రాత్మక ఐ-లీగ్ టైటిల్‌కు జమీల్ నాయకత్వం వహించాడు. 48 ఏళ్ల ఖలీద్ జమీల్ మాజీ భారత అంతర్జాతీయ క్రీడాకారుడు. ప్రస్తుతం ఆయన ఇండియన్ సూపర్ లీగ్ జట్టు జంషెడ్‌పూర్ ఎఫ్‌సీ కోచ్‌గా ఉన్నారు. వాస్తవానికి.. ముగ్గురు పేర్లను ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ పరిశీలించింది. జమీల్‌ను ఎంపిక చేసింది. మిగతా ఇద్దరు పోటీదారులలో భారత మాజీ ప్రధాన కోచ్ స్టీఫెన్ కాన్స్టాంటైన్, స్లోవేకియా జాతీయ జట్టు మాజీ మేనేజర్ స్టీఫన్ టార్కోవిక్ ఉన్నారు. ప్రధాన కోచ్‌గా జమీల్ మొదటి సవాలు సెంట్రల్ ఆసియన్ ఫుట్‌బాల్ అసోసియేషన్ నేషన్స్ కప్. ఇది ఆగస్టు 29 నుంచి తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్‌లో జరుగుతుంది. కాగా.. భారత పురుషుల జాతీయ ఫుట్‌బాల్ జట్టుకు ప్రధాన కోచ్‌గా పనిచేసిన చివరి భారతీయుడు సావియో మెడీరా, ఆయన 2011 నుంచి 2012 వరకు ఈ బాధ్యతను నిర్వర్తించారు.

# హను-మాన్ సినిమాకు రెండు, బలగంకు ఓ అవార్డ్.. తెలుగు ఫుల్ లిస్ట్ !

మూవీ న్యూస్, 01 ఆగష్టు (కెరటం న్యూస్): 71వ జాతీయ చలన చిత్ర అవార్డుల జాబితాలను న్యూఢిల్లీలోని నేషనల్ మీడియా సెంటర్‌లో జ్యూరీ ప్రకటిస్తోంది. 2023 సినిమాలకు గానూ ఈ పురస్కారాలను జ్యూరీ సభ్యులు ప్రకటిస్తున్నారు. 'హను-మాన్' సినిమాను రెండు అవార్డులు వరించించాయి. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ), బెస్ట్ ఫిల్మ్ (యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ కామిక్) అవార్డులు దక్కాయి. ఉత్తమ గేయ రచయితగా 'బలగం' సినిమాలో 'ఊరు పల్లెటూరు' పాటకు కాసర్ల శ్యామ్ అవార్డును సొంతం చేసుకున్నారు. బెస్ట్ స్క్రీన్‌ప్లే (ఒరిజినల్) అవార్డును బేబీ సినిమాకు గాను సాయి రాజేశ్ నీలం ఎంపికయ్యారు.

చైల్డ్ ఆర్టిస్ట్ సుకృతి వేణికి జాతీయ అవార్డ్ దక్కింది. గాంధీ తాత చెట్టు సినిమాకు ఉత్తమ చైల్డ్ ఆర్టిస్ట్ అవార్డ్ సొంతం చేసుకుంది. సుకృతి డైరెక్టర్ సుకుమార్ కూతురు అన్న విషయం తెలిసిందే. బేబీ సినిమాలో ప్రేమిస్తున్న పాటకు బెస్ట్ మేల్ ప్లే బ్యాక్ సింగర్ అవార్డు దక్కింది. ఉత్తమ మ్యూజిక్ డైరెక్టర్ అవార్డు జీవీ ప్రకాశ్ కుమార్‌ను వరించింది. వాతి (తమిళ్) సినిమాకు ఈ అవార్డు దక్కింది.

తెలుగువాళ్లకు వచ్చిన జాతీయ అవార్డులివే:

బెస్ట్ తెలుగు ఫిల్మ్: భగవంత్ కేసరి (తెలుగు) అనిల్ రావిపూడి
బెస్ట్ యాక్షన్ డైరెక్షన్: హనుమాన్ నందు పృథ్వీ
బెస్ట్ లిరిక్స్: బలగం ఊరు పల్లెటూరు, కాసర్ల శ్యామ్
బెస్ట్ స్క్రీన్ ప్లే: బేబీ, సాయి రాజేష్
బెస్ట్ మేల్ సింగర్: బేబీ ప్రేమిస్తున్నా, రోహిత్ విపిఎస్ఎన్
బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్: సుకృతి వేణి బండ్రెడ్డి, గాంధీ తాత చెట్టు
బెస్ట్ ఫిల్మ్: యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ కామిక్: హనుమాన్






# మత్స్యకారుల బతుకుపోరాటం.. 'అరేబియా కడలి' ట్రైలర్ రిలీజ్?




మూవీ న్యూస్, 01 ఆగస్టు (కెరటం న్యూస్): సత్యదేవ్, ఆనంది ప్రధాన పాత్రల్లో రూపొందిన వెబ్‌సిరీస్ 'అరేబియా కడలి' . సూర్యకుమార్ దర్శకుడు. స్టార్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దీనికి రైటర్‌గా పని చేయడంతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరించారు. ఆగస్టు 8వ తేదీ నుంచి ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ క్రమంలో శుక్రవారం చిత్ర ట్రైలర్ విడుదలైంది. సముద్రంలో చేపల వేటపై ఆధారపడి జీవించే కొందరు మత్స్యకారుల హృదయవిదారక కథను ఆవిష్కరించినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. అనుకోకుండా అంతర్జాతీయ సరిహద్దులు దాటి, విదేశీ గడ్డపై బందీలుగా మారిన వారి పోరాటం, బంధాలు, ఆశల గురించి ఈ సిరీస్‌లో చూపించనున్నారు.

# అందుకే హిందీ సినిమాలకు రిజెక్ట్ అయ్యానేమో



మూవీ న్యూస్, 01 ఆగష్టు (కెరటం న్యూస్): 'అనగనగా' తో ఇటీవల మంచి విజయం అందుకున్నారు నటుడు సుమంత్ . ఆ మూవీ డైరెక్టర్ సన్నీ సంజయ్‌తో కలిసి ఓ చిట్‌చాట్‌లో పాల్గొన్నారాయన. అభిమానులు అడిగిన ప్రశ్నలకు సమాధానమివ్వడంతోపాటు పలువురు సినీ ప్రముఖులపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఆ సంగతులివీ..'సినీ నేపథ్యం ఉన్న వారిని ఆడిషన్ చేస్తారా?' అని ఓ అభిమాని అడగ్గా సుమంత్ స్పందించారు. "ఫిల్మ్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న వారికి ఇండస్ట్రీలోకి ప్రవేశించడం తేలికేగానీ అది కొంత వరకే హెల్ప్ అవుతుంది. ఓ స్థాయి దాటాక ఎవరైనా ఆడిషన్ ఇవ్వాల్సిందే. కొన్నాళ్ల క్రితం నేను నాలుగైదు హిందీ ప్రాజెక్టులకు ఆడిషన్స్ ఇచ్చా. రిజెక్ట్ అయ్యా. హిందీ భాషపై పట్టులేకపోవడం వల్లే తిరస్కరించి ఉంటారని అనుకుంటున్నా" అని వివరించారు.